కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు కిలో రూపాయల్లో... టమోటా రూ.11, వంకాయ రూ.18, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.28, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.08, క్యారెట్ రూ.17, దొండ రూ.45, ఆలుగడ్డ రూ.21, ఉల్లిగడ్డ రూ.22, గోకరకాయ రూ.40, దోసకాయ రూ.18, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.15, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.45, మునగ రూ.45, కందగడ్డ రూ.65, బీట్‌రూట్ రూ.17, కీర రూ.18, బీన్స్ రూ.50, క్యాప్సికమ్ రూ.35.

గమనిక: ఈ ధరలు శనివారం ఉదయం 9గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడిగా నర్సింహరావు



చైతన్యపురి: ఐజేయూ అనుబంధ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎల్‌బీనగర్ నియోజక వర్గం దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన మొగిలి నర్సింహరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నర్సింహరావు మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పాత్రికేయుల సమస్యలపై పోరాడాతామని అన్నారు. యూనియన్ పటిష్టతకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన రంగారెడ్డి జిల్లా యూనియన్ ప్రతినిధులు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్‌ఎస్‌వీ నాయకులపై కేసులు నమోదు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో బీఆర్ఎస్వీ నాయకుల పై కేసులు నమోదు చేసినట్లు సీఐ రాజేందర్ శుక్రవారం తెలిపారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ రావు, విద్యార్థి నేతలు డా.కందుల మధు, రవికిరణ్, యాదగిరితో పాటు మరో ఆరుగురి పై కేసులు నమోదు చేశామన్నారు. ఈ నెల 13న సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచే విధంగా నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్ నాయకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కోటూరి మానవత రాయ్, ఇతర నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల ధర్నా

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఇఫ్లూ రోడ్డులో ధర్నా చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ధర్నా చేపట్టి, ఓయూ పీఎస్‌లో సీఎం రేవంత్ రెడ్డి పై ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ట్రాఫిక్ జామ్ కావడంతో బీఆర్ఎస్వీ నాయకులను అరెస్ట్ చేసి లాలాగూడ పీఎస్‌కు తరలించారు. బీఆర్ఎస్వీ నేతలు కిరణ్‌గౌడ్, వెంకట్, దశరథ్, జంగయ్య, రమేష్‌గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

మూడు ఉద్యోగాలు సాధించిన ఓయూ విద్యార్థిని

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ విద్యార్థిని మద్దెల అరుణ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. నాగర్ కర్నూల్ జిల్లా గడ్డంపల్లి గ్రామానికి చెందిన మద్దెల పులయ్య, బాలమ్మ దంపతుల కుమార్తె అరుణ. బీసీ గురుకుల టీచర్‌గా, గురుకుల డిగ్రీ కాలేజీ లెక్చరర్‌గా ఉద్యోగాలు సాధించారు. తాజాగా నాగర్ కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఫిజిక్స్ లెక్చరర్‌గా ఉద్యోగం పత్రాన్ని అందుకున్నారు.

17 నుంచి ఇందిరా క్రికెట్ టోర్నమెంట్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో ఈ నెల 17న నుంచి ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించనున్నారు. శుక్రవారం టోర్నీకి సంబంధించిన పోస్టర్‌ను ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఆవిష్కరించారు. ఓయూతో పాటు నిజాం కాలేజీ, సికింద్రాబాద్ పీజీ, సైఫాబాద్ పీజీ కాలేజీలలో పోటీలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి , ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్లు వంశిరెడ్డి, వికాస్‌యాదవ్, ఉపాధ్యక్షులు వెంకట్ ముదిరాజ్ పాల్గొన్నారు.

శ్రీ గురుచరిత్ర గ్రంథావిష్కరణ

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఈశ్వరగారి నరహరి శర్మ రచించిన 'శ్రీ గురుచరిత్ర' సంక్షిప్త గ్రంథాన్ని శుక్రవారం పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యానంద భారతి స్వామి పుష్పగిరి పీఠంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ.. దైవాన్ని ఏ రూపంలోనైనా ఏకాగ్రతతో పూజించాలని, తద్వారా సత్ఫలితాలు పొందవచ్చన్నారు. త్రిమూర్తి స్వరూపమైన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి గురు చరిత్ర పారాయణం చేస్తే శుభం జరుగుతుందన్నారు. గ్రంథ రచయిత నరహరి శర్మ, పుష్పగిరి సంస్థానం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పానుగంటి చంద్రమౌళి, దత్త ఉపాసకులు నూకల ప్రభాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





రంగ్ బర్సే..!

ఎల్‌బీనగర్/మలక్‌పేట జోన్ పరిధిలోని శుక్రవారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. పిల్లలు, పెద్దలు, యువతీ యువకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు రంగుల డోలికల్లో మునిగితేలారు. కుల, మత, ప్రాంత, లింగ బేధం లేకుండా ఒకరిపై ఒకరు గులాల్ (రంగులు) చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

– ఎల్‌బీనగర్/మలక్‌పేట జోన్ బృందం


జైపురికాలనీలో జరిగిన వేడుకల్లో యువత


మూసారంబాగ్‌లో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, దండెం రాజశేఖర్‌రెడ్డి, బొక్క గోవర్ధన్‌రెడ్డి, ఏసీపీ వెంకన్న నాయక్ తదితరులు


హోలీ వేడుకల్లో లింగోజిగూడ కార్పొరేటర్ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి


హయత్‌నగర్ సీఎస్‌ఆర్‌కాలనీలో హోలీ వేడుకలను నిర్వహించుకున్న కాలనీవాసులు


బీఎన్‌రెడ్డినగర్, ఎల్‌బీనగర్‌లో వేడుకల్లో చిన్నారులు




ఎల్‌బీనగర్‌లో చిన్నారులు


నాగోలు డివిజన్ సాయినగర్‌కాలనీలో..


చైతన్యపురిలో చిన్నారుల సందడి


సైదాబాద్‌లో హోలీ వేడుకల్లో స్థానికులు


దిల్‌సుఖ్‌నగర్ హోలీ వేడుకల్లో చిన్నారులు


కృష్ణతులసినగర్‌లో హోలీ ఆడుతున్న యువతులు


ఎస్‌బీఐ ఆఫీసర్స్‌కాలనీ పార్కులో హోలీ సంబురాలు


మన్సూరాబాద్ పద్మావతినగర్ కాలనీలో హోలీ వేడుకల్లో చిన్నారులు


వనస్థలిపురంలో ఓ ఇంటి వద్ద హోలీ వేడుకలో చిన్నారులు


రంగుల పండుగలో బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి


బీఆర్ఎస్ నేత సామ సుందర్‌రెడ్డి నివాసంలో హోలీ వేడుకలు


కుటుంబసభ్యులు, మనుమడితో హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


హస్తినాపురం విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ కాలనీ కేఎస్‌ఆర్ రెయిన్‌బో అపార్ట్‌మెంట్‌లో..


హోలీ వేడుకల్లో మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి




వివిధ కాలనీవాసులతో కలిసి హోలీ వేడుకలను నిర్వహించుకున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

చాలా కాలంగా పార్కింగు.. వాహనాలు తరలింపు

మలక్‌పేట: రోడ్లపై చాలా కాలంగా పార్కింగ్ చేసిన వాహనాలను మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు తరలించారు. హైదరాబాద్ జాయింట్ సీపీ ఆదేశాల మేరకు శుక్రవారం మలక్‌పేట పీఎస్ పరిధిలోని సదరు వాహనాలను ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై రాము తెలిపారు. కాలనీలలో చాలా రోజులుగా పార్కింగ్ చేసి ఉన్న వాహనాలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని కోరారు.


రోడ్డుపై ఉన్న వాహనాన్ని తరలిస్తున్న ట్రాఫిక్ ఎస్సై రాము

నేడు డయల్ యువర్ డీఎం

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్–2 ఆర్‌టీసీ డిపో నుంచి నడిచే బస్ సర్వీసులకు సంబంధించి ప్రయాణికుల నుంచి సలహాలు, సూచనలు, సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు శనివారం ×డయల్ యువర్ డీఎం౯నిర్వహిస్తున్నట్లు డీఎం కృష్ణమూర్తి తెలిపారు. ఉద్గిర్, బీచ్‌కుండ్, జూకల్, కొల్లాపూర్, విజయవాడ, బైలడిల్లా, జగదల్‌పూర్, బెంగళూరు, తొర్రూర్ వెళ్లే ప్రయాణికులు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు నేరుగా డీఎంతో మాట్లాడవచ్చన్నారు. ఈ రూట్ బస్‌లకు సంబంధించి సమస్యలు, సూచనలు తెలయజేయాలని అనుకుంటే ఫోన్ నం .99592 26249లోనూ చేయొచ్చన్నారు.

రేపు పిచ్చుక గూళ్లు, డాగ్ వాటర్ బౌల్స్ పంపిణీ


పంపిణీకి సిద్ధంగా ఉన్న పిచ్చుక గూళ్లు, వాటర్ బౌల్స్

ఎల్‌బీనగర్: వనస్థలిపురం లయన్స్ క్లబ్, జాగృతి అభ్యుదయ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన పిచ్చుకు గూళ్ల సెట్, కుక్కల కోసం వాటర్ బౌల్స్‌ను ఉచితంగా అందజేస్తున్నట్లు సంస్థల ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ సేవా వద్ద ఉన్న శ్రీగణేష్ కాన్ఫరెన్స్‌హాల్‌లో పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ముందు తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నం.96667 50883లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు విట్లా దూరయ్య, అభ్యుదయ సంస్థ చైర్మన్ భావన శ్రీనివాస్, ప్రతినిధులు నందకిషోర్, మల్లికార్జున్‌రావు, పద్మజ, రవీందర్‌రెడ్డి, నీరజ్, సురేష్, విష్ణు, మోహన్, సంధ్యారాణి, మంగపలిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కాదు.. నిరంకుశ పాలన


అక్బర్‌బాగ్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నల్గొండ క్రాస్ రోడ్డులో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మలక్‌పేట బీఆర్ఎస్ నాయకులు

మలక్‌పేట: తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. కాంగ్రెస్ నిరంకుశ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ మలక్‌పేట నియోజకవర్గ సీనియర్ నేత ఎం. శ్రీధర్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అసెంబ్లీ నుంచి సస్పెండ్‌ను నిరసిస్తూ శుక్రవారం అక్బర్‌బాగ్ డివిజన్ అధ్యక్షుడు జగన్‌గుప్త ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దాహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం చెందిందన్నారు. కేసీఆర్ 10 ఏళ్ల పరిపాలనలో తెలంగాణ సస్యశ్యామలంగా మారితే కాంగ్రెస్ ఏడాది పాలనలో బీటలు వారిందని ఎద్దేవా చేశారు. ప్రశ్నించే గొంతులకు అణచి వేయాలని చూస్తే ప్రజలకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రాజ్, వెంకట్, నితేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ క్రాస్ రోడ్డులో...

చాదర్‌ఘాట్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడాన్ని మలక్‌పేట బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నల్గొండ క్రాస్ రోడ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిళ్ల నర్సింగ్, భువనేశ్వరి, సుదర్శన్, శ్రీధర్‌రెడ్డి, మహేష్, వెంకటేష్, అమర్‌నాథ్‌గౌడ్, కృష్ణ, యాదగిరి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్ విజయవంతం చేయాలి

మలక్‌పేట: గుడ్ ఫ్రై డేను పురస్కరించుకుని నిర్వహించనున్న 'రన్ ఫర్ జీసస్ ర్యాలీ'ని విజయవంతం చేయాలని మలక్‌పేట రాక్ చర్చి సీనియర్ పాస్టర్, బిషప్ తిమోతి కొల్లబత్తుల పిలుపునిచ్చారు. రన్ ఫర్ జీసస్ సన్నాహక సమావేశం శుక్రవారం మలక్‌పేటలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రైస్తవులతో పాటుగా యువత అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. రూట్ మ్యాప్, క్వాయర్ టీమ్, వ్యాకోపదేశం తదితర ఏర్పాట్లపై చర్చించారు. ప్రణాళికయుతంగా ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహణ కమిటీ ప్రధాన కార్యదర్శి సాల్మన్‌రాజ్, మాణిక్యం అబ్రాహం, బ్రదర్ జయరాజ్ బెంజిమిన్, కేపీ సామ్యేల్, నవీన్, క్రిస్టోఫర్, మోజెస్, అనిల్‌కుమార్, రమేష్, బాలరాజ్, యువరాజ్, ఆరాధన చానల్ ప్రతినిధులు జాన్ పాల్, జాన్సన్ తదతరులు పాల్గొన్నారు.

